# నాన్న పెట్టిన పెట్టుబడి

మన మేదో అనుకుంటాం. యింకేదో జరుగుతుంది.

అలా జరిగినందుకు కొంతకాలం పాటు మనస్సు మహా క్షోభపడిపోతుంది. క్రమంగా కాలపురుషుడు మనసు నిండా పొరలుకప్పేస్తాడు క్రమేణా సంక్షోభం చల్లారిపోయి ఒకనాటికి అదో జ్ఞాపకం క్రింద మాత్రమే మిగిలిపోతుంది.

అయితే, అన్ని జ్ఞాపకాలూ ఒకలా వుండవు. కొన్ని స్మృతులు హృదయాన్ని భీతావహం చేస్తే మరికొన్ని ఆనందంతో ముంచెత్తుతాయి. ఇంకొన్ని విషాద ధూమాలను రేగ్గొడతాయి.

అనసూయ నా కిప్పుడో జ్ఞాపకం క్రిందనే వుంది. ఈ జ్ఞాపకం నాకు భీతినీ, ఆనందాన్నీ, విషాదాన్నీ కూడా కలిగిస్తూంది. అయితే గియితే, అనుకున్న ప్రకారం అన్నీ జరిగితే, అనసూయ నా భార్య కావలసింది. భాస్కరం నా బావమరది కావలసింది. కానీ అలా కాలేదు మరి.

ఇన్ని సంవత్సరాల తరువాత ఆలోచిస్తూంటే 'ప్రేమ' అన్న దానికి ఏమీ అర్థం కనుపించలేదు. నామట్టుకు నాకే రకరకాల అర్థాలు స్ఫురించాయి. అప్పటికప్పుడు అవన్నీ నిజమనే అనిపించాయి. కానీ కావేమో అనుకుంటాను. ఓ రకమయిన దుర్బలోద్రేకాన్ని మనం ప్రేమ అంటున్నామనుకుంటాను. విపరీతమయిన సన్నిహితత్వంవల్ల ఏర్పడిన స్థితిని ప్రేమక్రింద భావిస్తున్నామేమో ననుకొంటాను. ఎందుకంటున్నానంటే, నా

భార్యను ప్రేమించటంలేదని. నేను కాదు, సరికదా—మరె వ్వరూ అవిడకన్నాడా నేను ప్రేమించిన మనిషినే. మా దాంపత్యం సగటువారి దాంపత్యంకన్నా, ఓమెట్టు పై చిల్లరే నని నా ఉద్దేశ్యం.

అనసూయను గురించి ఆలోచించటం మాని, భాగ్య లక్ష్మితో సరిపెట్టుకుంది మనస్సు. ఆవిడకు కష్టం కలిగితే విలవిలలాడిపోతుంది. ఆవిడ నవ్వితే నవ్వింది.ముఖం ముడిస్తే గిజగిజలాడింది మరి భేద మెక్కడ ?

నిజానికి అనసూయతోనే పెండ్లి జరగడానికి శేషాద్రి గారి ఆదర్శాలు అడ్డు వచ్చాయి. ఓ ఆదర్శంకోసం మా పెండ్లిని బలిపెట్టవలసివచ్చింది. ఈ పెళ్ళి జరగనందుకు మన స్ఫూర్తిగా విచారించినవాణ్ణి నేనొక్కణ్నే. అనసూయ సంగతి ఖచ్చితంగా చెప్పలేను.

శేషాద్రిగారు దాటిపొయ్యాకగానీ ఆ కుటుంబం గతి బయటపడలేదు. దిక్కుమాలిన ఆదర్శాలకోసం ఆయన సంపా దనంతా తగలేశాడు. హరిజన సేవలన్నాడు, వర్ణాంతర వివా హాలన్నాడు. సహపంక్తిభోజనాలన్నాడు, చేతి పరిశ్రమ లన్నాడు. వీటికోసం జీతండబ్బులు మంచినీళ్ళవతుగా ఖర్చు చేశాడు, అవి చాలనప్పుడు చందాలెత్తాడు, అవీ చాలనప్పుడు నగా నట్రా అమ్మేశాడు.

ఆయనకు మాత్రం ఈ పనుల్లో బ్రహ్మాండమయిన విశ్వాసం ఉండేది. తనేదో లోకాన్ని ఉద్ధరిస్తున్నట్టే ఆయన మాట్లాడేవాడు. చిత్రమేమిటంటే, ఆయన కుటుంబంలో దీనికి వ్యతిరేకు లెవ్వరూ లేకపోవడం. కూతురు మట్టుకు కూతురు

'మనదేశం బాగుపడాలంటే వర్ణాంతరవివాహాలు తప్ప మరో మార్గం లేద'ని కుండబద్దలుకొట్టినట్టు చెప్పేసేది. ఆఖరికి ముసలమ్మకూడా ఇంటిపనంతా తీరిన తరవాత తకిలీ తిప్ప టమో, నవారు నెయ్యటమో, ఈతచాప అల్లటమో చేస్తూ కూర్చునేది. భాస్కరంసంగతి సరేసరి.

నా కింకో అనుమానం కూడా అప్పుడప్పుడూ కలి గేది. నిజంగా అనసూయ నన్ను ప్రేమిస్తున్నదా అని. లేక నేనే అలా అనుకుంటున్నానా అని. ఎందుకంటే నాతో ఉన్నంత చనువుగా ఇతర కుర్రాళ్ళతోకూడా ఆవిడ వుండేది. మరి వాళ్ళతో సినిమాలకూ, పార్కులకూ వెళ్ళేదో లేదో నాకు తెలీదు. వాళ్ళు ముట్టుకుంటే వూరుకొనేదో లేదో అంతకన్నా తెలీదు. వర్ణాంతరవివాహాలపట్ల అంత ఆసక్తి ఉన్న, మనిషి అది మినహా లోకోద్ధరణకు మరో చిట్కా లేదనేమనిషి, నన్ను ప్రేమిస్తుందంటే ఎలా నమ్మడం ?

ఏమైతేనేంగానీ శేషాద్రిగారి తరువాత ఈ లోకోద్ధరణ కార్యకాలాపాలు మాత్రం ఆగిపోయాయి. శేషాద్రిగారు ఖర్చుచేసే మనిషి అయినప్పటికి ఏదోవిధంగా డబ్బు పిండు కొచ్చి పడేస్తుండేవాడు. ఉద్ధరింపు కార్యక్రమం సజావుగా సాగిపోతూవుండేది. ఆయన పోయ్యాడు. ఖర్చులు యధా ప్రకారం ఉన్నాయిగానీ, రాబడిమాత్రం ఆగిపోయింది. ఈ ఉద్ధరింపును మామూలుగా కొనసాగించాలని భాస్కరం పెనుగులాడుతున్నప్పుడే అనిత్న హెచ్చరించాను.

"ఇన్నిటికి నువ్వనేదేమిటోయ్" అన్నాడు భాస్కరం చాలా విసుగుగా.

ఈ దిక్కుమాలిన గొడవలు కట్టిపెట్టి కాస్త ప్రయోజనముండే పనేమిటో చూడమంటాను. ముసలాయన తన మానాన తనుదాటిపోయారు. నువ్వేమన్నా అనుకున్నా సరేగానీ భాస్కరం, ఓనిజం చెప్పకతప్పటంలేదు. ఈపంపిణీమీద నువ్వు వెయ్యేళ్ళు ఎముకలు విరుచుకో, రాలీ లాభముండదని స్టాంపు మీద రాసిస్తా - సరా ?" అన్నాను.

"నా ఉద్యమంతో సానుభూతి లేనివాడి సలహాలను నేను వినలేను !" అన్నాడు భాస్కరం !

"నీ కర్మ !" అన్నాను చిరాకెత్తిపోయి. కానీ నాయనా నీఉద్యమంతో సానుభూతి లేదనకు, కాని దాన్నినడపాల్సిన మార్గం ఇదికాదంటాను. రోగం తెలుసుకున్నానుగానే, మందు మాత్రం సరైనది వాడటంలేదు. నా బాధల్లా అదే !"

"ఏం చెయ్యాలంటావోయ్ ?" అన్నారు భాస్కరం నవ్వుతూ.

"హరిజనుల్ని ఉద్ధరించడమంటే వాళ్ళను పూసుకు తిరగడంకాదు. నువ్వాటుంటే వాళ్ళకు బంగారం ఒళ్లో పడదు. వాళ్ళకు తిండిలేదు. ఇళ్ళులేవు చదువులేదు. ముందాపని చూడు వాళ్ళఆర్థికపరిస్థితి బాగుపడిదందాఅన్నాడు, మనలాంటి వారిసహాయం ఎంతమాత్రం అవసరం లేకుండా వాళ్ళుస్థరింప బడతారు. దేవుడు మేలు చేస్తే మన్నీ ఉద్ధరిస్తారు. కడుపులో భగభగలాడిపోతున్న ఓ హరిజనుణ్ణి నువ్వాంటుంటే ఆకలి తీరుతుందని నేననుకోను, నువ్వూ అనుకోకు."

"నువ్వొట్టి డబ్బు పురుగువోయ్ !" అన్నాడు : భాస్కరం మరింతనవ్వుతూ.

"అవునుగానీ, ఇంతపారుకులాడుతున్నా పట్టుమని పది వర్ణాంతర వివాహాలన్నా మీనాన్న చేయించ లేకపోయినాడు గదా ఎందువల్లనంటావ్ ? నన్నడిగితే—"

"అడగందే? అన్నాడు భాస్కరం

"పోనీ నువ్వు చెప్పరాదూ ?" అన్నాను.

మూలసూత్రాలలోనే మనం కలవలేకపోయినపుడు వాదించడం అనవసరం. నా నమ్మకాలు నా కున్నాయి. అవేవో ఫలిస్తా యనుకుంటున్నాను. కాదని నువ్వంటున్నావు. నీమాట నమ్మటంకన్నా చేసి చూసి ఫలితాలు తెల్సుకోవడం మంచిది." అన్నాడు భాస్కరం. చివరకి అన్నంతపనీ చేశారు. అయినా ఎక్కువకాలం సాగలేదు ఉద్ధరింపును వదిలేసి ఉద్యోగాలకోసం తిరిగాడు. ఇదివరకువారిఇంటి చుట్టూ ఈగలు ముసిరినట్టు ముసిరిన సజ్జు అయిపూ ఆనమాలూ లేకుండాపోయింది. నా కళ్ళెదటనే భాస్కరం నానా గడ్డీ కరిచాడు. అనసూయ చిసిగిన కోకలతో తిరగడం నేనుచూశాను. అడపాదడపా సాయపడ్డా నేను మాత్రం ఎంతకని చెయ్యగలనుగనుక ? నాకూ ఇవతల బోలెడంత జంజాటం ఏర్పాటయింది. ఈ రలకూ బారలకూ వెళ్ళి బోర్లపడటం సుతరామూ నాకిష్టంలేదు.

## 2

ఆ పట్టుపట్టు అయిదేళ్ళదాకా వాళ్ళసంగతి నాకేమీ తెలియదు. ఎప్పుడన్నా అనసూయ జ్ఞాపకం వచ్చేది. వచ్చి

నప్పుడు మాత్రం మనస్సంతా మబ్బుకమ్మినట్లయిపోయేది. ఈ పాటికి అసలింతదాకాగూడా అవసరం లేదు—భాస్కరానికి నసాళం అంటి ఉంటుందనీ, ఎక్కడో ఓ ఉద్యోగం చేసుకుంటూ ఉంటాడనీ, అనసూయ ఎవణ్నో పెళ్ళాడి పిల్లలను కంటూ ఉంటుందనీ అనుకొంటుండేవాణ్ని.

భాస్కరాన్ని చూడకపోయినట్లయితే, నా అనుకోవడంలో మార్పంటూ ఉండేదికాదు. అతన్నిబట్టి చూట్టంకాదు— అతనే నన్ను చూశాడు. నవ్వుతూ భుజాలమీద చేయివేస్తే క్షణకాలం దిమ్మరపోయాను. పేరు చెప్పిందాకా భాస్కరాన్ని నే ను గు ర్తించనేలేదు.

"ఏం చేస్తున్నావోయ్ ?" అన్నాడు భాస్కరం !

ఏంచేస్తున్నదీ చెప్పాను.

నేనెంత కాదన్నా వినిపించుకోకుండా ఇంటికి పట్టుకెళ్ళాడు. దోవపొడుగునా అతనేదో చెబుతూనే ఉన్నాడుగానీ, ఒక్కటీ నాకు వినిపించలేదు. నాఆలోచనంతా భాస్కరాకి పట్టిన నడమంత్రపు సిరిని గురించే ! దిక్కుదివాణాం లేకుండా అర్ధరాత్రప్పుడు మకాం ఎత్తేసిన బాస్కరం హైదరాబాద్ ఎపుడొచ్చాడు ? ఇంత డబ్బెలా సంపాదించాడు ? అధమం పాతికవేలు చేసే ఈ కారు నెలా కొన్నాడు? వీటికి జవాబులు చెప్పకోలేకపోయాను—

నన్నుచూడంగానే, అనసూయ విశాలంగా నవ్వి, 'కూచోండి' అన్నది మనిషి నిలువునా బంగారంతో మునిగి తేలుతూ ఉంది. నౌకర్లు కాఫీ తెచ్చి పెట్టారు. బాస్కరం

రేడియోగ్రాం స్విచ్ ఆన్ చేసి అలసిపోయినట్టుగా సోఫాలో కూలిపోయాడు.

సాయంత్రం ఇద్దరం బజాంరాహిల్స్ దగ్గర కెళ్ళాం. ఈలోగా భాస్కరం నన్నేకమందికి పరిచయం చేశాడు. ఆశ్చర్యమేమిటంటే, చచ్చే అణుకువతో వాళ్ళంతా నాకు దణ్ణాలు పెట్టటం భాస్కరంకారు చూస్తూ, చేస్తున్న పనులు మానేసి చేతులు కట్టుకుని నిలబడ్డవాళ్లున్నారు. వాళ్ళ ధోరణి చూస్తుంటే, భాస్కరం కన్నా మించిన దేవుడు లేడనే నమ్మి తున్నట్టుగా ఉంది.

"ఏమిటోయ్ ఇదంతా ?" అన్నాను ఇక ఉండబట్టలేక.

భాస్కరం, చూపుడు వేలుకు బొటమన వేలు ఆనించి పైకి మీటాడు నవ్వుతూ.

"అవుననుకో. అదే నాకు తెలియకుండా ఉంది" అన్నాను.

"మరేం లేదు. వ్యాపారం" అన్నాడు భాస్కరం నిర్ల క్ష్యంగా నవ్వుతూ.

"మరి రెండు రోజుల్నించీ నాతోనే ఉంటివిగదా, ఇహ నువ్వు వ్యాపారంచేసే దెప్పుడూ ?"

"ఇదంతా వ్యాపారమే! అయితే అసలు వ్యాపారా నికీ దీనికీ భేదం ఉంది. నువ్వనుకొంటున్న వ్యాపారంలో నష్టం రావచ్చు. కానీ దీంట్లో నష్టానికి తావేలేదు. నాకు రావలసిం దేదో ముందే పుచ్చుకొంటాను. చేస్తానన్న పనేదో చేస్తాను. అలా చెయ్యలేనప్పుడు అడ్వాన్సును తిరిగి ఇచ్చేస్తాను. అందుకే

హైదరాబాద్ మార్కెట్లో నాకున్న బిజినెస్ ఇంకెవరికీ లేదు..."

ఈ పంపిణీలో భాస్కరం చెప్పుకుపోయాడు. వాడు చెబుతున్న మాటలు వింటుంటే - ఒక్కోసారి కోస్తున్నాడేమిటా అనిపించేది. కానీ కొందరు మహామహులు స్వదస్తూరితో రాసిన ఉత్తరాలు చూశాక నా కున్నటువంటి అనుమానాలన్నీ రహితమయ్యాయి. రాజకీయ, వాణిజ్య వర్గాల్లో అతనికున్న పలుకుబడి అపారమయినదన్న సంగతి తెలిశాక నా నోట మాటరాలేదు.

"ఇందులో ఆశ్చర్యపోవలసిందేమీ లేదు. ఉన్న వాతావరణాన్ని మనక్కావలసినవిధంగా వాడుకోవటం! అన్నదే ప్రధానసూత్రం. ఈ సూత్రాన్ని నేను అక్షరాలాపాటించాను. బ్రహ్మాండంగా సక్సెసయ్యాను. ఇది న్యాయమా? కాదా? అన్న ప్రశ్నకు తావులేదు. అయినా కాకపోయినా, ఈ విధానం ఇప్పుడు అమలులో ఉన్నది. నేను కాకపోతే ఇంకో పుల్లాయ్ ఈ పనిచేస్తాడు. అయినప్పుడు నేనే ఎందుకు చెయ్యకూడదు?" అన్నాడు భాస్కరం!

"నాకు పార్టీలతోగానీ, మతాలతోగానీ నిమిత్తం లేదు. అందరికీ నేను కావాలి. నాకూ అందరూ కావాలి. ఇంకొకరి అభిప్రాయాలతో నాకు పేచీలేదు. అవెలాంటివైనా నేనామోదిస్తాను. నాక్కావలిసింది నీ పర్సుగానీ, నీ అభిప్రాయాలు కానప్పుడు, వాటితో ఘర్షణపడటం తెలివితక్కువ. అందుకే నేనంటే అంతా పడిచస్తారు."

"తప్పకుండా పడిచస్తారు" అన్నాను. అవునుగానీ భాస్కరం! అసలిదంతా...

నామాట పూర్తికాకముందే భాస్కరం అందుకుని అన్నాడు.

"చాలామంది వ్యాపారస్తులు డబ్బును పెట్టుబడిపెట్టి వ్యాపారం చేస్తారు, నేను ఆదర్శాన్ని పెట్టుబడి పెట్టాను. మా నాన్నగారి ఆదర్శజీవితం, నాకు తరగని పెట్టుబడికింద ఉంది. ఆయనపేరును నేను డబ్బుకింద మారుస్తున్నానన్న మాట! అయితే ఈ చెలామణీ అనుకొన్నంత సులభంకాదు. ఈ మాత్రం పెట్టుబడి ఉన్నవాళ్లు బోలెడుమంది ఉన్నారు. వాళ్ళందరూ డబ్బుచేసుకోగలిగారా? లేదే! అనసూయ సహాయమే లేకపోతే, ఆదర్శాల్ని ఇంత సులభంగా డబ్బుచేసుకోవడం నాకూ సాధ్యపడేదికాదు. నిజం చెప్పాలంటే ఈ క్రెడిట్ అనసూయకు దక్కాలి" అన్నాడు భాస్కరం. అనసూయసంగతి ఎందు కెత్తానంటే, దాని సహకారం లేకపోయినట్లయితే నా విలువ దమ్మిడీ పెరిగేదికాదు—లోకంసంగతి తెలీనివాడివి కావుగదా నువ్వైనా?"

అనసూయ కింకా పెళ్ళికాలేదు. చేసుకోవాలన్న ఆలోచనగూడా లేదట. 'అంతగా అవసరమనిపిస్తే అప్పుడే చేసుకోవచ్చు. దేశం గొడ్డుపోలేదుగదా!' అన్నది అనసూయ.

అన్నగారు తెచ్చే కేసుల్ని సంతృప్తికరంగా పరిష్కరించడానికే ఆవిడకు టైమ్‌చాలకుండా ఉన్నదని తెలిసింది. ఆమె కిప్పుడు మామూలు జనం కనిపించడంలేదు. రెండుమూడు అఖిలభారతసంస్థలతోనూ, అరడజను రాష్ట్రీయ

సంస్థలతోనూ అనసూయకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఇప్పటికీ ఆమె ఉద్ధరింపు కార్యకలాపాలు వదలలేదు. గానీ, వాటి రూపురేఖలుమాత్రం మారాయి. ఆమెకోసం హేమాహేమీలు రావడం చూశాను. ఆమెతో గంటలకు గంటలు సంప్రదించడం చూశాను. సగటు మనిషికి దర్శనంకూడా ఇవ్వలేనివారు, అనసూయతో పూసుకు తిరగడం, ఆమె మాట ప్రకారం చేయడం చూశాను. అనసూయ తలుచుకొంటే చెయ్యలేనిదంటూ ఏమీ లేదని నా కర్థమయిపోయింది.

ఈ నిర్ణయానికొచ్చాక నా కడుపులో దేవినట్లయింది. ఆ భావంవచ్చాక క్షణం ఉండలేకపోయాను. భాస్కరమూ, అనసూయా, ఎంత బలవంతంచేసినా ఉండకుండా బండెక్కాను. దోవపొడుగునా నా కొక్కటే అనుమానం, వాళ్ళనుచూసి అసూయగానీ పడుతున్నానా అని?